ఆంధ్ర వాహిని(అట్టావా) నిర్వహించిన 1988 శ్రీరామనవమి కథల పోటీలో సాధారణ ప్రచురణకి ఎన్నికైన కథ

# పుణ్యపురుషులు

వీరపల్లె వీణావాణి



"నారాయణమూర్తిగారు!" ఆ ఇంటి ముందు నిలబడి కేకవేశాడు పోస్ట్‌మాన్. వాలు కుర్చీలో పడుకుని తన కూతురు కనకదుర్గ పెళ్ళికి సంబంధించిన ఆలోచనల్లో మునిగి పోయిన నారాయణ మూర్తి ఆ కేక విని, కుర్చీలోంచి ఉలిక్కిపడి లేచి వరండాలోకి గబగబా వచ్చాడు.

ఆ పోస్ట్‌మాన్ చేతిలోని పెద్ద కవర్‌ని చూడడంతోటే. అది దుబాయ్ నుండి తన కొడుకు భరద్వాజ రాసిన లెటరని గ్రహించాడు నారాయణమూర్తి. ఎడారిలో కాళ్ళీడ్చుకుంటూ నడుస్తున్న బాటసారికి నిండైన కొలను అగుపించినట్టు... ఆ లెటర్‌ని చూడగానే ఆయన పొంగి పోయాడు.

గుడిచుట్టూ ప్రదక్షిణ చేసే భక్తుడిలా... పోస్టాఫీస్ చుట్టూ సుమారు నెల రోజుల్నుంచి ఆ లెటర్ కోసమే తెగ తిరుగుతున్నాడు నారాయణమూర్తి. పోస్ట్‌మాన్ చేతిలోంచి కవర్ని అందుకుని ఇంట్లో కొచ్చాడాయన.

"అబ్బాయి దగ్గరినుంచేనా ఉత్తరం?" వంట గది లోంచి వస్తూ అడిగింది వర్ధనమ్మ.

"ఆ... సుపుత్రుడి దగ్గర్నుంచే. ఇన్నాళ్ళకి తీరికైంది ఆయన గారికి లెటర్ రాయడానికి."

"నాకు తెలుసండీ! వాడు ఉత్తరం రాయకుండా వుండలేడని. వాడు నా పేగు తెంచుకుని పుట్టాడు. తన తల్లి గర్భంలో వున్నప్పుడే అభిమన్యుడు పద్మవ్యూహ ప్రవేశం గురించి తెల్సుకున్నట్టు మన భరద్వాజుడు కూడా..."

"నీ కడుపులో వున్నప్పుడే మమకారాల గురించి తెల్సుకున్నాడని అంటావు. చూడూ! కసాయివాడు కూడా తన తల్లికి కారుణ్యమూర్తిగానే కన్పిస్తాడు. కారణం కన్నకడుపు తీపి. అంతే." అన్నాడు నారాయణ మూర్తి ఆమెతో.

"మీరెప్పుడూ ఇంతే నండి! వాడి నొక్క మాట అనకపోతే... మీకేం తోచదు. మమకారం గురించి తెలియని వాడైతే... ఇలాంటి సమయాల్లో మనల్ని ఆదుకోవడానికి వాడు ఎందుకు ప్రయత్నిస్తాడు? కర్మ భూమిలో పుట్టిన వాడికి కన్నవాళ్ళపై మమత లేకుండా ఎలా వుంటుంది? వాడి దగ్గర్నుంచి ఉత్తరం కాస్త ఆలస్యమయ్యేసరికి విశ్వాసఘాతకుడంటూ మీరు వాణ్ణి ఎన్నేసి మాటలన్నారో నాకు తెలీదూ" నిష్టూరంగా అంది వర్ధనమ్మ.

"ఇదిగో వర్ధనం! అక్షరాలా నీ కొడుకు అలనాటి దశరధుని పుత్రుడి కంటే చాలా గొప్పవాడు. సరేనా? ఇక సప్‌గాసి రెండు నిమిషాలు నోరు తెరవకుండా వుండ గలిగితే... నేను ఈ ఉత్తరాన్ని కాస్త చదువు కుంటాను" భార్య వేపు విసుగ్గా చూసి, ఆ కవర్ని చించాడు నారాయణమూర్తి.

"నేను ఏనాడు మాత్రం ఈ ఇంట్లో నోరు తెరిచాను లెండి! సరే అబ్బాయి ఏం రాశాడో చదవండి. ఇదిగో గాయత్రీ మంత్రాన్ని నోట్లోనే గొణుకున్నట్టుగా కాకుండా అదేదో నాకూ కాస్త విన్పించేలా గట్టిగా చదవండి" అంటూ అక్కడే నారాయణమూర్తికి ఎదురుగా గడపపై కూర్చుందామె.

"నేను గట్టిగా చదవకపోయినా... నువ్వు ఎలాగూ మళ్ళీ దుర్గ చేత పదే పదే చదివించుకుని వింటూ తెగ మురిసిపోతావుగా. సరే చదువుతున్నాను. విను మరి" అంటూ ఆ కవర్‌లోని కాగితాన్ని బయటకు లాగి మడతలు విప్పి. కళ్ళజోడును సవరించుకుని చదవ సాగాడు నారాయణమూర్తి.

"నాన్నా! మీరు దుబాయ్‌కి రాస్తూ వున్న ప్రతి లెటరూ నాకు అందుతూనే వుంది. దుర్గకి పెళ్లి సెటిలైనందుకు చాలా సంతోషం. పన్నెండు సవర్ల బంగారం తీసుకుని, నన్ను వెంటనే రమ్మని రాశారు

మీరు. ఇక్కడ బంగారం ఇండియాలో కంటే చీప్‌గా దొరుకుతుంది. కానీ కన్న ప్రేమ దొరకదు.

డబ్బు మీరు నాకివ్వలేక పోయారు. బంగారం కాదు. నేను ఒక్క పైసా కూడా ఇక్కడ్నుంచి పట్టుకురాను. అన్నయ్యగా దుర్గ పెళ్ళికి సాయపడవలసిన బాధ్యత నాకుంది. కానీ తల్లితండ్రులుగా నా పట్ల బాధ్యతా రహితంగా ప్రవర్తించిన మీకు ఇవాళ బాధ్యతల గూర్చి మాట్లాడే హక్కు లేదు.

నా పసితనం నుండి నన్ను మీరు చులకనగా చూశారు. అంతకు మించి మీతో నాకెలాంటి సంబంధమూ లేదు. నా దృష్టిలో ఇప్పుడు ఎవరికి వారే యమునా తీరే. అంతే. తెగిపోనంతవరకే గాలిపటానికీ దారానికీ ఓ అనుబంధం.

దుర్గ ఒక్కటే మీరు కన్న బిడ్డయినట్టు దాన్నే మురిపెంగా చూసుకున్నారు. కనుకనే పసి తనంలోనే మీకు దూరమైపోయాను. అసమర్థుడని, వెధవని నన్ను మీరు తెగ తిట్టేవారు. రెండేళ్ల క్రితం దుబాయ్ నుండి ఇండియాకొచ్చి... మిమ్మల్ని చూసేసి మళ్లీ వెంటనే దుబాయ్‌కి తిరిగొచ్చేశాను.

అప్పట్లో నేను ఇండియాకి వచ్చింది మిమ్మల్ని చూసిపోదామని కాదు. నా సమర్థతని, ప్రయోజకత్వాన్ని మీకు తెలియ చెయ్యడం కోసం. నాకన్నా తక్కువ వాడి ముందు నన్ను క్రూరంగా హింసించిన తండ్రి మనసు మీది. సంతానాన్ని తినడం పులులు మీలాంటి వారి దగ్గర్నుంచే నేర్చుకొనుంటాయి.

ఇండియా నుండి దుబాయ్‌కి తిరగొచ్చేటప్పుడు [illegible] కోసం నాకు మీరు పది వేలిచ్చారు. ఆ డబ్బుపై [illegible] మరిచిపోండి. నేను పెళ్ళికి కూడా రాను. రె[illegible]లు రాకముందే గూటికి దూరమై పోయాను. [illegible] ఆ గూటిని మమకారంతో గుర్తుంచుకోవలసిన [illegible] నాకు లేదు. శెలవు— ఇట్లు

భరద్వాజ.

ఉత్తరం [illegible]వడం ముగించేసరికి ప్రాతః కాలపు సూర్యగోళంలా నారాయణమూర్తి ముఖం ఎరుపెక్కి పోయింది. జీవనదుల గట్ల వెంట నడిచే బాటసారి... హఠాత్తుగా ఎడారి భూమి లోకి ఎగిరిపడినట్టు... ఆయన ఆపాద మస్తకం కంపించి పోయాడు. చేతిలోంచి ఉత్తరం జారి గాలికి దూరంగా వెళ్లింది.



వేదుల

ఒక్క క్షణం
విరహవేదన రేపు
మరుక్షణం
దేశభక్తి ఊపు
చీకటిలో
చిమ్మట ఏడుపు
దీపావళి కాంతిపుంజం
పద్యం ఒడుపు
గంధగిరి
కమ్మగాడుపు
గౌతమీ కోకిల
గానం
సాక్షాదమృత
పానం!

— తంగిరాల

"ఏవండీ! మన... మన... భరద్వాజ నిజంగా ఉత్తరం... ఇంత దారుణంగా రాశాడా?" అంటూ పైటని నోట్లో దోపుకుంటూ ఏడ్పును బిగపట్టుకుంది వర్ధనమ్మ.

"వర్ధనం! సుభద్రా గర్భంలో వున్నప్పుడు అభిమన్యుడు తెల్సుకున్నది ఆటవికమైన కృతఘ్నత గురించి కాదే. ఈ కర్మభూమిలో పుట్టిన నీ కొడుక్కి... కన్నవాళ్ల మీద ఎంత గొప్ప మమకారం వుందో చూశావా!" భార్య వేపు చూశాడు నారాయణమూర్తి.

వర్ధనమ్మ బదులు చెప్పలేదు.

"పైకి మందలించినా... వాడిని నేనెంతగా ప్రేమించాను! నివురునే చూశాడు గానీ... నిప్పులాంటి పితృ హృదయాన్ని చూడలేకపోయాడు వాడు. వాడు చెప్పకుండా ఇల్లు వదిలి పోయినప్పుడు... గుండెలు బద్దలయ్యేలా రోదించానే!"

వర్ధనమ్మ బావురమంది.

"తల్లి, తండ్రీ, ఓ కుటుంబం. ఆ కుటుంబంలోని వ్యక్తినీ వ్యక్తినీ కట్టి పడవేసే మమకార సూత్రం... అవన్నీ వున్న ఈ వేద భూమిలో పుట్టినా... అవేవీ లేని చోట జీవిస్తున్నాడు వాడు. అడవి వాతావరణానికి అలవాటు పడితే... ఆవుకు కూడా క్రౌర్యం, పులిలా గాండ్రించ గలగడం అలవడుతుంది" అన్నాడు నారాయణమూర్తి.

"వాడింత మోసం చేస్తాడనుకోలేదండి. దుర్గ పెళ్ళికి బంగారం చవగ్గా కొనుక్కు వస్తానని బుకాయించి మనం కూడబెట్టుకున్న ఆపదివేలూ పట్టుకుపోయాడు. దుర్గ పెళ్ళికి యింకో పదిహేను రోజులే వుంది. ఇప్పుడంత బంగారం ఎలా తేగలం? ఈ పెళ్ళిని ఎలా జరిపించడం?" అంది వర్ధనమ్మ.

"చూడూ! వాడు మనల్ని ఆదుకుంటాడని నేనెప్పుడూ భ్రమించలేదు. కెరటం విర్రవీగినంత మాత్రాన చెలియలికట్ట ఛేదింపబడదు. నా బొందిలో ప్రాణమున్నంత వరకు దుర్గ పెళ్ళి చెడనివ్వను. వాడిలా ఉత్తరం రాసినట్టు నువ్ దుర్గతో చెప్పకు" అన్నాడు భార్యతో నారాయణమూర్తి.




# అపాత్రం

వెనకటికో అపూర్వాపర విశ్వవిఖ్యాత సంగీత సార్వభౌముడుండేవాడు. తన సంగీతంతో— స్థావర జంగమ సర్వ ప్రాణి కోటినీ పరవశింపజేయాలని ఆయనకో తీరని కోరికుండేది. నిజానికి ఆయన సంగీతానికి మైమరవని మానవుడు లేడు. ఆయన పాడుతుంటే చెట్లు కదిలి పోయేవని ప్రతీతి.

తన ఈ అపూర్వ శక్తితో, మానవుల్నే కాక, అరణ్యంలోని క్రూర జంతవుల్ని సైతం ప్రభావితం చేసి, వాటన్నిటినీ సాధు జంతువులుగా మార్చాలనే ఓ చిత్రమైన [illegible]ఢ సంకల్పం కలిగిందాయన కో రోజున.

సంకల్పం కలిగిందే తడవుగా తంబురా అందుకున్నాడు. మధ్యమ శృతి ఎత్తుకున్నాడు. మహారణ్య మధ్యానికి మహా ధైర్యంగా బయలుదేరాడు. గానం చేస్తూ పయనించసాగాడు. ఆ మార్గం అంతా సంగీత రసానిల సువాసనలతో గుబాళించసాగింది. సింహమూ, ఏనుగూ; పులీ, మేకా; ముంగిసా, పామూ వంటి జంతువులు సైతం తమ పరస్పర ఆగర్భ శత్రుత్వాన్ని, ఆకలినీ కూడా మరిచిపోయి, ఆ గాన మాధురికి పులకించిపోయాయి. పులకించి "అయ్యారే అదృష్టం, భళారే మా భాగ్యం" అనుకుంటూ, ఆయన వెనగ్గా గప్‌చిప్‌గా నడవసాగాయి.

అలా సాగిసాగి— ఒక గృహ వాకిట కూర్చుని గొంతెత్తి పాడసాగాడు విశ్వవిఖ్యాతసంగీత సార్వభౌముడు.

పులులు, సింహాలు, కొటివాసిగండ్లు, తోడేళ్లు నక్కలు, రేచుకుక్కలు, ఎలుగులు, ఏనుగులు, లేళ్ళు, కుందేళ్లు, నెమళ్లు, పాములు, దున్నలు, దుప్పులు, జింకలు, కోతులు— ఒకటేమిటి సమస్త జంతుజాలం చెవులు దోర పెట్టుకుని వినసాగాయి.


# బి.ఎన్. భాషితాలు

— వాస్తుశిల్పి బి.ఎన్.రెడ్డి

పెరుగుదల

డబ్బు సంపాదిస్తే గొప్పవాడివి కావు
ధనికుడవు మాత్రం కాగలవు
వయసు పెరిగితే పెద్దరికం రాదు
ముసలితనం మాత్రం వస్తుంది—





చాడీలు

సహృదయులతో స్నేహం చేసి
దుష్టశక్తులతో దూరముండమన్నారు
చాడీలు చెప్పేవాడి నాలుక, వినేవాడి చెవులు,
కోసినా పాపం లేదన్నారు—

"వాడికి మనతో ఎలాంటి సంబంధమూ లేదట. ఈ మాట అనడానికి వాడికి నోరెలా వచ్చిందండి? అసలు వాడెందుకిలా తయారయ్యాడు?"

"గోవును చంపడానికి కటికవాడి చేయి ఎప్పుడూ మొరాయించదు. తల్లితండ్రుల్ని ప్రత్యక్ష దైవాలుగా ఆరాధించే గడ్డ మీది నుండి వెళ్ళిపోయాడు వాడు. వల్లకాడు లాంటి దేశంలో బతుకుతున్న వాడికి మమకారం ఎలా గుర్తుంటుంది? అందుకే వాడు గుండెల మీద బరిసె పోట్లు పొడవ గలిగాడు."

* * *

నారాయణమూర్తికి మొదటి సంతానం భరద్వాజ. బడిపంతులుగా ఉద్యోగం చేసే నారాయణమూర్తి కొడుకును బాగా చదివించాలనుకున్నాడు. కానీ ఆయన ఆశయాలకు పూర్తిగా భిన్నంగా తయారయ్యాడు భరద్వాజ. చిన్నప్పటి నుండే చెడు తిరుగుళ్ళు తిరగడం ప్రారంభించాడు.

తన కొడుకును సన్మార్గంలో పెట్టేందుకు తన శాయశక్తులా ప్రయత్నించాడు నారాయణమూర్తి. చాలా సార్లు భరద్వాజపై చేయి కూడా చేసుకున్నాడు.

తండ్రి కొట్టాడనే ఉక్రోషం కొద్దీ ఓ సారి ఆత్మహత్య చేసుకోవడానికి చెరువులో దూకేశాడు భరద్వాజ. ఆ చెరువు గట్టు మీద ఎవరో వుండి సమయానికి భరద్వాజను ప్రాణాపాయం నుండి ఎలాగో రక్షించగలిగారు.

ఆ సంఘటనతో నారాయణమూర్తి మనసు విరిగిపోయింది. అప్పట్నుంచి ఆయన కొడుకును పట్టించుకోవడం పూర్తిగా మానేశాడు. భరద్వాజ యిరవైఏళ్ళ వయసులో బొంబాయికి వెళ్ళిపోయాడు. అక్కడో రెండేళ్ళుండి, తర్వాత దుబాయ్ వెళ్ళిపోయి అక్కడ ఏదో ఉద్యోగంలో స్థిరపడి పోయాడు.

* * *

"నమస్కారం మాస్టారూ!" ఎవరో అలా అనడంతో తలతిప్పి చూశాడు నారాయణమూర్తి. లేత తమలపాకు రంగులో మిసమిసలాడే దేహంతో ఓ ముప్పయ్ ఏళ్ళ యువకుడు తన వేపే వస్తున్నాడు. ఆ యువకుడిని యిదివరలో ఎక్కడా చూసినట్టు అన్పించలేదు నారాయణమూర్తికి.

"కూర్చోండి" అంటూ తనకెదురుగా వున్న కుర్చీని చూపెట్టాడు నారాయణమూర్తి.

"నేను మీకు గుర్తున్నానా మాస్టారూ?"

"అదే... అదే... ఆలోచిస్తున్నాను."

"నాపేరు రమణ. చాలా ఏళ్ళ క్రితం... మీరు సీతారామపురంలో పని చేసేటప్పుడు. వీధి బడిలో మీ దగ్గర చదువుకున్నాను మాస్టారూ" చెప్పాడు రమణ.

"అలాగే నాయనా! యిప్పుడేం చేస్తున్నావు?" అడిగాడు నారాయణమూర్తి.

"నా చేత మీరు అక్షరాభ్యాసం చేయించిన మీ హస్తాలు చాలా పవిత్రమయినవి మాస్టారూ! అంతులేని శిష్యవాత్సల్యంతో అభిమానించి నాకు చదువు చెప్పారు. మీ దయవల్లా నేను యింజనీరై యిప్పుడు కెనడాలో ఉద్యోగం చేస్తున్నాను. పది రోజుల క్రిం నేను ఇండియా కొచ్చాను మాస్టారూ!"

"నిన్ను చూస్తూ వుంటే నా స్వంత బిడ్డే యింత ప్రయోజకుడై పోయినట్టు... నాకెంతో సంతోషంగా వుంది బాబూ!" ఆనందంతో అన్నాడు నారాయణమూర్తి.

"అన్నట్టు మాస్టారూ! భరద్వాజ అని మీ అబ్బాయి ఒకడుండే వాడు. చిన్నప్పుడు మాతో పాటే చదివేవాడు. అతడిప్పుడేం చేస్తున్నాడు" అడిగాడు రమణ.

"వాడా? వాడు పోయి... చాలా రోజులైంది"

"మాస్టారూ! నిజంగా... నిజంగా...భరద్వాజ..." ఆయన వేపు అనుమానంగా చూశాడు రమణ.

"కృతజ్ఞత లేని కొడుక్కంటే... విశ్వాసం గల కుక్క నయం. వాడి విషయం ప్రస్తావించకు నాయనా!"

"అన్నట్టు మాస్టారూ! మా క్లాస్‌లో... అప్పట్లో మూర్తి అని ఒక హరిజన అబ్బాయి వుండేవాడు.

అన్నిటినీ ఒక కంట ఓరగా గమనిస్తూ, లోలోపల మురిసిపోసాగాడు సకల సంగీత స్వర సంగమ రహస్య స్థావర సురపతి! అంతలో, ఆ గొంతులో జీరగా ఒక అపశృతి! వింటూన్న జంతువులన్నీ బారగా అంతెత్తు ఎగిరిపడ్డాయి.

ఆ అపశృతి ఏదో కాదు. కీచుమంటూ సంగీత సార్వభౌముడు విడిచిన తుది శ్వాస! తీరా చూస్తే ఏముంది?! ఓ ముసలి చిరుతపులి— సంగీత సార్వభౌముణ్ణే ముందరేసుకుని ముక్తసరిగా ఫలహారం చేసేస్తోంది.

ఒళ్లు మండిపోయింది సింహ సార్వభౌముడికి. చిరుత పులి దగ్గరికి వెళ్ళి దాని భుజం తట్టింది. "ఏమిటి నువ్వు చేసిన పని?" అని అడిగింది. ఆ వృద్ధ చిత్రపులి తలతిప్పి, కళ్లు చికిలించి, నవ్వుతూ సింహాన్ని చూడసాగింది. పళ్లల్లో యిరుక్కున్న ఆహారపుటణువుల్ని గోటితో లాక్కుంటూ.

చిర్రెత్తిపోయింది సింహానికి. పంజాతో చిరుతపులి గడ్డం క్రింద మెల్లగా గీరుతూ, "నీ కసలు బుద్ధుందా? అంతటి మహానుభావుడిని అలా తినేయడమేనా? మన మీద దయతల్చి, ఎవడైనా సంగీత విద్వాంసుడు మళ్లీ యిక్కడికి వస్తాడంటావా? అంత గొప్ప సంగీతం యిక మన జన్మలో వినగలమా?... అంటూ, యింకా ఏదో అనబోయింది.

వృద్ధ చిత్రకం, మెల్లిగా చెవి వెనక చెయ్యి దొన్నె లాగా ఆనించి ఇలా అంది:

"ఏమి సిదపకాలం రా నాయనా! ఒక్కడికి గొంతు సరిగ్గా పెగల్దు కదా! సింహం కడుపున పుట్టావు, నీకైనా సిగ్గు లేదూ? గళం విప్పితే, మహారణ్యంగడగడలాడద్దూ? చెప్పేదేదో గట్టిగా చెప్పి ఏడు! వినబడి చావట్లే!"

విచ్చుకుంటూనే రాలిపోయిన పారిజాతపువ్వు, విచిత్రంగా చూసింది చిత్రకం కేసి.



వాడోసారి బడిలో దప్పిక వేసి... తలుపు దగ్గరున్న కుండలో మంచినీళ్ళ కోసం గ్లాసుమ ముంచబోయాడు. అది చూసిన భరద్వాజ అంటరాని నా కొడకా! గ్లాసును తాకుతావ్రటా?' అంటూ మూర్తిని చావ బాదేశాడు. ఆ సంగతి తెలిసి భరద్వాజను మీరు నెత్తు రొచ్చేలా బెత్తంతో చీరేశారు. పైగా హరిజనుడైన మూర్తి కాళ్ళను మీ అబ్బాయి చేత పట్టించారు. మాస్టారూ! మీ అబ్బాయి చేసిన ఆ చిన్న నేరానికి మీరు అతనితో మూర్తి కాళ్ళని పట్టించడం చాలా అన్యాయం మాస్టారూ'' నారాయణమూర్తి వేపు చూస్తూ అన్నాడు రమణ.

''చూడు నాయనా! ఎవడైతే పుత్ర వాత్సల్యం కోసం శిష్య వాత్సల్యాన్ని బలి యిస్తాడో... అటువంటి వాడు గురుత్వానికి అనర్హుడు. అధ్యాపకుడిలా చలామణీ అయ్యే నైతికమైన హక్కు అతనికి వుండదు. వాల్మీకి రామాయణం కిష్కింధ కాండలో తన బాణానికి నేల కూలిపోయిన వాలితో శ్రీరాముడేమంటాడో తెలుసా?''

''చెప్పండి మాస్టారూ''

''ధర్మం తెలిసిన వాడెప్పుడూ... తన పుత్రుడిని, తన తమ్ముడిని, గుణవంతుడైన తన శిష్యుడినీ సమ దృష్టితో చూస్తాడని, పుత్రుల్లాగే భావిస్తాడని శ్రీరాముడంటాడు.''

''మాస్టారూ! సరిగ్గా యిదే సందర్భంలో శ్రీరాముడు ఈ మాట చెప్పడానికి ముందు..., వాలితో మరో మాట కూడా అంటాడు'' అన్నాడు రమణ.

## గొప్పోళ్ళ గోత్రాలు

కొమ్మచాటున
మదమెక్కి మగతగా కూతలు కూస్తే కోకిల గానం!

మబ్బుమాటున
తోడుకోసం పురివిప్పి తడబడి నడిస్తే మయూర నృత్యం!

చంద్రబింబం వెలుగుబాటున
ప్రియునికోసం వగలుపోతే హంస గమనం!
గొప్పోళ్ళ గోత్రాలు చిత్రవిచిత్రాలు!!

— కొప్పుల హేమాద్రి

''ఏమని?''

''ధర్మం తప్పని వాడు తనకు విద్య బోధించిన గురువునూ, తన అన్నయ్యనూ తండ్రితో సమానంగా చూస్తాడని రామచంద్రుడంటాడు. తమరు ధార్మికులు. కనుకనే... హరిజనుడైన ఈ రమణ మూర్తి పాదాలను మీ అబ్బాయి చేత పట్టించారు. కనుక మాస్టారూ! నేనూ ధర్మం తప్పని వాడినని నిరూపించుకునే అవకాశం నాకివ్వండి. మిమ్మల్ని తండ్రిగా భావించే అదృష్టాన్ని ప్రసాదించండి.''

''నాయనా! నువ్వు... నువ్వు...''

'' ఆ రమణమూర్తిని నేనే. పౌరాణిక ధర్మ సూత్రాలు మీకులాగే నాకూ వర్తిస్తాయి మాస్టారూ! ఇదిగో భరద్వాజ మీకు రాసిన లెటర్. గాలికి పోతూ నాకు దొరికింది. మీ యింటి బయటే నిలబడి మీ భార్యాభర్తల సంభాషణంతా విన్నాను. నన్ను మీరు పుత్రునిగా చూడగల్గితే... దుర్గ నాకు చెల్లెలు. దుర్గకి కావాల్సిన బంగారం నేను యిస్తాను. ఈ పెళ్ళి జరిగి తీరుతుంది.''

''నాయనా! నువ్ కెనడాలో వున్నా ఈ మాతృదేశపు సంస్కృతిని మరిచిపోలేదు. అడవి వాతావరణానికి అలవాటు పడితే... ఆవుకు సైతం క్రౌర్యం అలవడుతుందని భ్రమించాను. అడవిలో వున్నా సాధు జీవులు తమ తత్వాన్ని మరిచిపోవని తెలుసుకున్నాను'' రమణ మూర్తిని ఆనందంతో కౌగిలించుకున్నాడు నారాయణ మూర్తి.


N

# నారాయణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

నారాయణనగర్, బ్రహ్మదేవం, నెల్లూరు.

ఫోన్లు: నెల్లూరు: 6276
బ్రహ్మదేవం: 33 (మాదరాజు గూడూరు ఎక్స్చేంజి)



సీనియర్ ఇంటర్ క్లాసులు ప్రారంభమైనవి

ఇతర కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ (M.P./Bi.P) చదివిన విద్యార్థులు మా కళాశాలలో రెండవ సంవత్సరం ఇంటర్‌లో చేరవచ్చు. చేరదలచినవారు స్వయంగా సంప్రదించండి. జూనియర్ ఇంటర్‌లో ప్రవేశం కోరువారు రూ. 10/- M.O./D.D. ద్వారా పంపి అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ పొందవచ్చు.

కరస్పాండెంట్

N

# నారాయణ రెసిడెన్షియల్ స్కూల్

నారాయణనగర్, బ్రహ్మదేవం, నెల్లూరు.

8, 9, 10 తరగతులకు అడ్మిషన్లు కోరువారు రూ.10/-లు M.O./D.D. ద్వారా పంపి అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

* క్లాసులు *27-6-88* నుంచి ప్రారంభము

కరస్పాండెంట్